అంతర్జాతీయ స్థాయి కరాటేలో ప్రతిభ

షీల్డ్ అందుకుంటున్న విఘ్నేశ్

చారకొండ, ఫిబ్రవరి 28 : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ లెవల్ గ్రాండ్ చాంపీయన్‌షిప్ అండర్-14 కరాటే పోటీలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన చారకొండ జంగయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడు విఘ్నేశ్ పాల్గొని ప్రథమస్థానంలో కరాటే రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్ మాస్టర్ చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నాడు. ప్రస్తుతం విగ్నేశ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో 8వతరగతి చదువుతున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రా మస్తులు అభినందిచారు. కార్యక్రమంలో కరాటే కోచ్ మహేశ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా 'మహా'వేడుకలు

శివపార్వతులకు చక్కరస్నానం చేస్తున్న అర్చకులు

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, ఫిబ్రవరి 28 : శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 11 రోజుల నవ వాహ్నిక దీక్షతో నిత్యం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు అలంకారాలు భక్తులను కనువిందు చేస్తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 10వరోజు శుక్రవారం ఉదయం చండీశ్వరస్వామికి షోడశోపచార క్రతువులు చేసిన అనంతరం ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రుద్రహోమ పూర్ణాహుతి, కళశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచన పూజాధికాలు జరిపించారు. ఆలయ పుష్కరిణిలో వైదిక శాస్త్రోక్త అవబృదస్నానం చేయించిన తరువాత వసంతోత్సవాన్ని నిర్వహించారు. పార్వతీదేవి అమ్మవారికి మెట్టెలు నల్లపూసలు సమర్పించే నాగవల్లి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నట్లు అర్చకులు చెప్పారు.

భోజనం పెట్టలేదనేది అవాస్తవం

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, ఫిబ్రవరి 28 : ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు శివరాత్రి రోజున భోజనం పెట్టలేదని కథనం రావడం అవాస్తవమని ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీటీడీవో ఫిరంగి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండనాగుల ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహాన్ని వారు సందర్శించారు. హాస్టల్‌లో మెనుప్రకారం విద్యార్థులను భోజనం అందజేస్తున్నారన్నారు. శివరాత్రి రోజులన హాస్టల్‌లో విద్యార్థులు ఉపవాసం ఉన్నారు. మిగితా కొంతమంది విద్యార్థులు గ్రామంలో పెద్దగుడిబండ శివాలయం, గంగమ్మ ఆలయంలో భోజనం చేశారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యూ యాదమ్మ, వార్డెన్ రాములు, తాసీల్దార్ శ్రీకాంత్, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనువాసులు, రమేశ్ తదితరులు ఉన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి

స్కానింగ్ సెంటర్లను తనిఖీచేస్తున్న జిల్లావైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 28 : లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి స్వరాజ్యలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్స్‌ను, విహాన స్కానింగ్ సెంటర్, శ్రీ సత్యసాయి నర్సింగ్ హో ంలోని స్కానింగ్ కేంద్రాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డీపీవో రేణయ్య, ప్రైవేట్ దవాఖానల డా క్టర్లు తదితరులు ఉన్నారు.

వైద్యసేవలు మెరుగుపర్చాలి..

బిజినేపల్లి, ఫిబ్రవరి 28 : గ్రామీణస్థాయిలో సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేస్తూ వైద్యసేవలు మెరుగుపర్చాలని జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని వసంతాపూర్ పల్లె దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతినిత్యం గ్రామీణస్థాయిలో ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. దోమకాటు వ్యాధులు, క్షయ వంటి రోగాల నివారణకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక రేణయ్య, సంతోష్‌కుమార్, వెంకటయ్య ఉన్నారు. –

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఉపాధ్యాయులైన విద్యార్థులు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 28 : మండలంలోని ఎల్లూరు ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I SYED GHOUSUDDIN S/O SYED JAMALUDDIN 5-7-85 old Palamoor Near Dist Jail Mahabubnagar Town & Dist. my old name is SYED GOWSUDDIN I have Changed My Name as SYED GHOUSUDDIN

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భవిష్యత్తు బీఆర్ఎస్‌దే

- ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుకుసాగండి
- నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ కవిత భరోసా

కల్వకుర్తిలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో ఎమ్మెల్సీ కవిత



కోడేరులో కార్యకర్తలతో మాట్లాడుతున్న కవిత

కోడేరు ఫిబ్రవరి 28 : తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు తిరిగి బీఆర్ఎస్ పార్టీదేనని ప్రజాసమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు ముందుకుసాగాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సింగోట లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పూజలుచేసిన అనంతరం జిల్లా కేంద్రానికి తిరుగుప్రయాణంలో కోడేరు మండలకేంద్రం మీదుగా వెళ్లారు. ఈ సందర్భంగా కోడేరులోని ఉమామహేశ్వర స్వామి ఆలయ సమీపంలో నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొద్దిసేపు నాయకు లు, కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి తిరిగి మంచి రోజులు వస్తున్నాయని నాయకులు, కార్యకర్తలు ఎవరు ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా పార్టీని కాపాడుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఆరుగ్యారెంటీలు ఆటకెక్కినయ్, కాం గ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను గాలికి వదిలి బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తూ కాలం గ డుపుతున్నారని విమర్శించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు పెరిగాయని శాం తి భద్రతలను అదుపుతప్పావని బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు శ్రీశైలం, బొట్టు వెంకటస్వామి, మాజీ సర్పంచులు రాములు, వెంకటస్వామి, ఆదిసోమనాథ్, రామకృష్ణ, దర్గయ్య, శ్రీనువాసులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 : కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితకు ఘనంగా స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బీసీ కులసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశానికి వెళ్తున్న కవితకు జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పుష్పగుచ్చాలు ఇచ్చి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ కవిత పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జాగృతి మహిళా కన్వీనర్ మంజుల, భారతి, బీఆర్ఎస్ నాయకులు బావండ్ల మధు, మనోహర్‌రెడ్డి, భోజిరెడ్డి, సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య, రాజురెడ్డి, భీమయ్య, భీమయ్య గౌడ్, పరుశరాములు, సుశీల, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కవితకు త్రైత సిద్ధాంత గ్రంథాలు అందజేత

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 28 : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక శాఖ సభ్యులు వెంకటయ్య తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను శుక్రవారం జిల్లా కేంద్రంలో కలిశారు. వెలమ ఫంక్షన్ హాల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఇందుసాంప్రదాయములు, యజ్ఞములు, విశ్వవిద్యాలయం త్రైత సిద్ధాంత భగవద్గీత అను నాలుగు గ్రంథాలను అందజేశారు.

ఒకేరోజు మూడు ఇండ్లల్లో చోరీ..

చోరీకి గురైన ఇంటిని పరిశీలిస్తున్న సీఐ బృందం

ఊర్కొండ, ఫిబ్రవరి 28 : ఒకేరోజు మూడుఇండ్లలో దొంగతనం జరిగిన ఘటన మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకున్నది. సీఐ నాగార్జున తెలిపిన వివరాల ఇలా ఉన్నా యి. గ్రామానికి చెందిన వీరెడ్డి పర్వత్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు కిందపడ్డాడని వారి కుటుంబ సభ్యులకు తెలుపడంతో వారి తల్లి, ఆదే గ్రామానికి చెందిన వారి బావ నర్సింహారె డ్డి, హైదరాబాద్‌కు వెళ్లారు. ఆదే అదునుగా చేసుకు ని గురువారం తెల్లావారుజామున వారి ఇంటి తలుపులు పగులగొట్టి పర్వత్‌రెడ్డి ఇంట్లో సుమారు రూ. 4.50వేల విలువగల బంగారం, డబ్బులను ఎత్తుకెళ్లారని స్థానిక పోలీసులు తెలిపారు. వారి కుటుంబం ఎదుట ఉన్న మారుపాకుల బుచ్చిలింగంగౌడ్ ఇంట్లో కూడ తలుపులు పగులగొట్టి నారని వారి కుటుంబీకులు హైదరాబాద్‌లో ఉన్నందున ఇంకా సమాచారం తెలియాల్సి ఉందని సీఐ అన్నారు. బాధితుడి చెల్లులు బీరెడ్డి శశికళ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపినారు.

ఊరేసుకొని వ్యక్తి మృతి

ఉప్పునుంతల, ఫిబ్రవరి 28 : మండలంలోని పెనిమిళ్ల గ్రామానికి చెందిన మేర కృష్ణయ్య(48) కడుపునొప్పి భరించలేక చెట్టుకు ఉరేసుకొని మృతిచెందినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. పెనిమిల్లకు చెందిన కృష్ణయ్యకు ఒకకొడకు, ఒక కూతురు ఉన్నారు. భార్య అంజనమ్మ, పిల్లలతో 20ఏండ్ల క్రింద విడిపోయి సొంత చెల్లెలు అయిన తాడూర్ గ్రామానికి చెందిన చంద్రకళ భర్త గంగాధర్ ఇంట్లో ఉంటున్నాడు. కృష్ణయ్య తరచుగా కడుపునొప్పితో బాధపడుతుండేవారు. మూడురోజుల క్రితం ఇంట్లో చెల్లెలు, బావకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం 8.30గంటల సమయంలో కృష్ణయ్య తాడూర్ శివారులో బొడ్డుపల్లి చంద్రయ్య వ్యవసాయ పొలం వద్దచెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. దారిన వెళ్లేవారు చూసి చెల్లెలుకు సమాచారం అందించారు. మృతిపై ఎలాంటి అనుమానం లేదని గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైక్ దొంగ అరెస్టు..

తాడూరు, ఫిబ్రవరి 28: గతంలో బైక్‌లు చోరీ చేసి జైలుకెళ్లిన ఘటనలతోపాటు తాజాగా మండల కేంద్రంలో బైకుచోరీ చేసి అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న వ్యక్తిని విచారించగా నేరం ఒప్పుకున్న ఘటన తాడూరులో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై గురుస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గన్యాగుల గ్రామానికిచెందిన రాములు ఈ నెల 27వ తేదీన అర్ధరాత్రి మండల కేంద్రంలోని మల్లయ్య అనే వ్యక్తి ఇంటి ఎదుట నిలబెట్టిన మోటారు సైకిల్‌చోరీకి గురైంది. దీంతో అనుమానాస్పద స్థితిలో తిరుగుతన్న రాములును పోలీసులు పట్టుకుని విచారించగా బైక్‌చోరీ చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. దీంతోపాటు గతంలో కల్వకుర్తి, గద్వాల, కొత్తూరు, హైదరాబాద్‌లోని మీర్‌పేట, వనస్థలిపురంతోపాటు పెద్దకొత్తపల్లి, అమన్‌గల్, కడ్తాల్ ఏరియాల్లో బైక్ చోరీలకు పాల్పడి జైలుకెళ్లిన ఘటనలున్నాయన్నారు. ప్రస్తుతం నిందితుల నుంచి మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు.

రైతుభరోసా జమచేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 28 : జిల్లా కేం ద్రంలో కామ్రేడ్ లక్ష్మణచారి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతుసంఘం సహాయకార్యదర్శి వెంకటయ్యహాజరై మాట్లాడుతూ రూ.15 వేలుచొప్పున రైతుభరోసా ఇస్తానని చెప్పి 12వేలకే కుదించి అదికూడా ఇప్పటివరకు ఇవ్వకుండా తీవ్ర ఇ బ్బందులకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణాజి, బాలమురళి పాల్గొన్నారు.

ప్రారంభమైన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరుగనున్న ఈ పోటీల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పలుజట్లు పాల్గొంటున్నాయి. నాలుగోసారి నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 30జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలు రూ.40వేలు నగదు బహుమతితో పాటు, కప్పులు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ బహుదూర్, దానం బాల్‌రాజు, ముబారక్, రవూఫ్, లింగం, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

చారకొండ, ఫిబ్రవరి 28 : పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు బాగా చదువుకోవాలని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూపల్లిలో జెడ్పీఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులను ఎంఈవో ఝాన్సీరాణి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, కార్యదర్శి యాదగిరి, కోశాధికారి ఆనంద్, యూటీఎఫ్ నేత మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యుద్ధభేరిని విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 28 : ఏప్రిల్ 1 నుంచి అమలయ్యే యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న జిల్లాస్థాయి శిక్షణ అనంతరం యుద్ధభేరి పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. మార్చి 2న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనర్సింహ, నెహ్రూప్రసాద్, మణికంఠ, రవితేజ, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డిలు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

- వీసీలో సీఎస్‌కు వివరించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 28 : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతవరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ వీసీలో సంబంధిత జిల్లా అధికారులు, అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు వివరించారు. ప్రశాంతమైన వాతవరణంలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్షా కేంద్రాల వద్ద కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 33పరీక్షా కేంద్రాల్లో 13,454 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. మరుగుదొడ్లు వంటి మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు అధికారులకు సూచనలు చేసినట్లు వివరించారు.

రైతులందరికీ రుణాలు ఇవ్వాలి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 28 : పెద్దకార్పాముల పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారులు బ్యాంకు పరిధిలోని రైతు ఖాతాదారులందరికీ పంట రుణాలను ఇవ్వాలని దళిత సంఘం నాయకులు సాతానిశ్రీను కోరారు. శుక్రవారం బ్యాంకు అధికారులను కలసి పంట రుణాలపై చర్చించారు. గతంలో బ్యాంకులో కొంతమంది అధికారులు రైతులు కట్టిన రుణాలను తమ జేబుల్లోకి వేసుకొని రైతులను ఇబ్బంది పెట్టారని ఇప్పుడు మళ్లీ అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని సూచించారు. రాజకీయ నాయకులు చెప్పినవారికి మాత్రమే పంటరుణాలు ఇచ్చి సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తే బ్యాంకు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయనవెంట దళిత సంఘాల నాయకులతో పాటు బ్యాంకు పరిధిలోని రైతు రుణఖాతాదారులు ఉన్నారు.

రోడ్డు క్లీనింగ్‌మిషన్ ప్రారంభం

వెల్దండ, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు క్లీనింగ్ మిషన్‌ను ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో నుంచి వాహనాలు వెళ్తున్న క్రమంలో దుమ్ము లేవడంతో ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో వైఎంఆర్ క్రషర్ నిర్వాహకులు శిశుపాల్‌రెడ్డి రూ.3లక్షలతో గ్రామ పంచాయతీకి క్లీనింగ్ మిషన్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, తిరుపతిరెడ్డి, ఎర్రశ్రీను, భరత్‌గౌడ్, పురుషోత్తంచారి, కార్యదర్శి గిరిగౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు పంపిణీ

అమ్రాబాద్, ఫిబ్రవరి 28 : సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో పదర మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షాప్యాడ్లను, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమాచారహక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతివిద్యార్థి క్రమశిక్షణను పాటిస్తూ పట్టదల, కృషితో చదవాలని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, కార్యదర్శి యాదగిరి, కోశాధికారి ఆనంద్, మల్లికార్జున్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా లక్ష్యం ఎంచుకోవాలి

తెలకపల్లి కేకేరెడ్డి పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలను డీఈవో రమేశ్‌కుమార్

- డీఈవో రమేశ్‌కుమార్

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 28 : తెలకపల్లిలో కేకేరెడ్డి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ కార్తీక్‌కుమార్, బాలు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, ఫిబ్రవరి 28 : మండలంలోని ఆయా పాఠశాలల్లో శుక్రవారం జాతీయసైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, గువ్వలోని పాఠశాలలో డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 : కల్వకుర్తి పట్టణంలోని మిలినీయం పాఠశాలలో శుక్రవారం సైన్స్‌డే ఘనంగా నిర్వహించారు. సైన్స్‌డేను మండల విద్యాధికారి శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుధర్, కరస్పాండెంట్ కరుణాకర్, పీఈటీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలలో సైన్స్ దినోత్సవం

బిజినేపల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని వట్టెం, గంగారం గ్రామాల్లో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాలాజీనాయక్ ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 28 : మండలంలోని ఎల్లూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయసైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు శ్రీరాజవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో

తిమ్మజిపేట, ఫిబ్రవరి 28 : మండలకేంద్రంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉన్నతపాఠశాలలో శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ శెట్టి కేజీబీవీ ఎస్‌వో సుజాత, హెచ్ఎం సురేశ్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 28 : మండలంలోని జాతీయవిజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఐనోల్ జెడ్పీహైస్కూల్‌లో, క్లాస్‌మెట్‌క్లబ్ ఆధ్వర్యంలో సైన్స్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస గౌడ్, శంకరయ్య పాల్గొన్నారు.

ఇష్టంతో చదువుకోవాలి

బల్మూరు, ఫిబ్రవరి 28 : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. బల్మూరు ఉన్నతపాఠశాల, కేజీబీవీలో సైన్స్ ఫేర్, వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఉమాదేవి, ఎంఈవో విష్ణుమూర్తి ఉన్నారు.

కల